# సం...

కథకుడు : ...

ఆరాత్రి ప్రకృతంతా చాలా భయానకంగా ఉన్నది... కీచురాళ్ళు కీచుమంటూ భూగర్భాన్ని ఛేదించుతున్నాయ్ ...ఊళ్ళో నాల్గుమూలలా కుక్కలు మారుమ్రోగుతున్నాయ్ ... దూరాన స్మశానంలో నక్కలు నాగస్వరం పాడుతున్నై...

ఆరాత్రి షుమారు రెండున్నర గంటలకు ప్రకృతంతా నిశ్శబ్దంగా ఉన్నది ...చీమ చిటుకుమన్నా శబ్దమవుతోంది ...అందరూ ప్రకృతితోపాటు, వళ్లు మైమరచి నిద్రాదేవి కౌగిళ్లలో గాఢ నిద్రపోతున్నారు.

సుఖం, సంతోషం అంటే ఏమిటో యెరుగక, చిన్నతనంనుంచీ తమ జీవనదిలో కష్టాలు కెరటాలుగా కొట్టుకోవటం ఆరంభించుతే, తమ జీవితాన్ని గురించి విరక్తిభావం కలిగితే వాళ్లకు ఆరాత్రిపూట కూడా నిద్ర పట్టటం చాలా కష్టం. అటువంటివాళ్లకు ఎంత ప్రయత్నించినా నిద్రాదేవత ఆహ్వానించదు. వారిని తనదరికే రానీయదు. వారికీ నిద్రామతల్లికీ ప్రబలవిరోధం.

అటువంటి నిశాచరనిశీధంలో అభాగ్యులుతప్ప, నిద్రపోకుండగా మెలుకువగా ఉండేందు కెవరు సాహసించగలరు? అభాగ్యులు ఈ ప్రపంచంలో తమకు స్థానంలేకపోవటంవల్ల మరో ప్రపంచానికి అటువంటి నిశీధసమయములందే, వర్జం, వారం సరిగ్గా ఉంటాయి కాబట్టి, ప్రయాణంకడతారు. భగ్నజీవులు యీ ప్రపంచంలో బాధలను అనుభవించలేక ఇంకో ప్రపంచానికి పరారీఅవుతారు. అటువంటి రాత్రి యీ విశాలప్రపంచంలోనున్న భగ్నజీవులకూ, అభాగ్యులకూ ఆశ్రయం వంటిది.

వర్షంరావటానికి ఆరంభసూచకంగా కారుమబ్బులు ఆకాశమంతా అలుముకున్నాయ్... మెరుపులు విద్యుత్కాంతులతో మెరసి క్షణములో క్షీణించిపోతున్నాయ్... ఇండ్లను వాకిళ్ళను కంపింపజేసే హోరుగాలి వీస్తోంది...కన్ను పొడుచుకున్నా కానరావటం లేదా కటికచీకటి ... ఆ చీకట్లో జీవంలేని జీవాలు, చామజీవాలు తప్ప ఇంకేవీ కూడా సంచరించలేవు.

ప్రకృతంతా ఈవిధంగా భూతప్రేత నిశాచరసమూహాలకు ఆటపట్టయివుంటే ఇంక ఆదొడ్డిసంగతి మాత్రం వేరే చెప్పాలా ?

ఆదొడ్లోవున్న ప్రతి చెట్టు ఒక బ్రహ్మరాక్షసిమాదిరిగా కనిపిస్తోంది... చివరవున్న వరుసలోని తాటిచెట్టు ఒక్కొక్కటి తన ఆకులను గాలికి వూపుతూ వచ్చేవాళ్ళను కబళీకరించేందుకు ఆహ్వానిస్తున్న దానవసమూహంలోని రాక్షసిమాదిరిగా అతిభీభత్సంగా కనపడుతోంది...

వాటిముందే ఒక పాడుబడ్డ బావి వుంది...

కాని, ఆనిశీధసమయంలో... కాళరాత్రిపూట... ఆభయంకర ప్రకృతిలో ...నిశాచరులు విహరించేవేళ...ఆజీవంలేని జీవం... అతినిశ్చలంగా ... అడుగులు వేసుకుంటూ... ఆ చీకటిని చీల్చుకుంటూ... ఆ నూతివైపుకే వస్తోంది... ఎందుకో ?...

ఆజీవంలేని జీవం కూడా సాటిసోద
మణులవలెనే జన్మించింది. చిన్న
తనంలో అందరితోపాటు ప్రపంచంలో
సంతోషసాగరంలో సంసారనౌకమీ
విహరిద్దామనుకున్నది. కాని ఆమె ఆ
లన్నీ ధూళిలోపుట్టి గాలికెగిరిపోయినై
తల్లిదండ్రులు కట్నాలివ్వలేక చిన్న
తనంలోనే రెండోపెండ్లివాడికిచ్చి అ
టగట్టారు. పోనీ, ఆముసలిమొగడైనా
బ్రతికివుంటే, తన జీవితానికి ఆనం
జ్యోతికాకపోయినా ఆశాజ్యోతి
నైనా వుండేవాడు.

ఆమెకు భౌతికకష్టాలు ప్రస్తుత
లేకపోయినా, మానసిక కష్టాలు మ
త్రం లేకపోలేదు. ప్రకృతి సిద్ధమై
దాంపత్యసుఖాన్ని ఆమె జీవితాంత
కోల్పోయింది. కష్టాలనే అనుభవించ
ల్సివచ్చింది. ఆమెకు ఇటువంటి మా
సిక వ్యధవలన విరక్తి కూడా కలు
తుండేది అప్పుడప్పుడు.

అదీకాకుండగా, సంఘంలో తనకి
అంటే తనబోటి అనాథ బాలికల
ఏమాత్ర స్థానంలేదు కాబట్టి తనకి
సంఘంవలన కొంచెంకూడా మేలుగ
గదని గ్రహించింది. తనబోటి అనా
బాలికలందరూ దీనినే గ్రహించి,సమ

# బలి

...టుంబరావు

...గానికి భయపడి, ప్రకృతి సిద్ధమైన కామాన్ని ఆపుకోలేక వ్యభిచరస్తా...గానికూడ తెలుసుకుంది. అందరికిమల్లే ...నుకూడా వ్యభిచరించటం పాతకమను...గాని తనకిక ఈజన్మలో, ఈసమాజంలో ...హర్పు రావంతవరకూ, సౌఖ్యం గాని, ...ంతోషంగాని కలుగవని దృఢంగా ...ంకల్పించుకున్నది. అందుకని ఈ ...పపంచంలో బ్రతకటమే దుర్భరంగా ...ోస్తుండేది ఆమెకు అప్పుడప్పుడు. ...ట్లా తోచినప్పుడల్లా ఆత్మహత్య చేసు...ందామనుకునేది.

సంతోషానికిగాని, సిరిసంపదలకు గాని ఏమాత్రం సంబంధంలేదు. నిల...ందుకు నీడగాని, తినేందుకు కూడు గాని, కట్టేందుకు గుడ్డపేతం సరిగాలేని ...ంతమంది పేదజనులు 'సంపర్కం' ...లన సంతోషాన్ని, సుఖాన్ని పొంద...ంలేదు? భాగ్యభోగాలుండి తనకు ...ాంపత్య సుఖం వున్నంత మాత్రాన ...నకు 'సుఖం' వున్నట్లేనే. ఆ సుఖం ...ఖంగాదు; అసంతోషం సంతోషం ...ాదు. ఆజీవంలేని జీవంకూడా ...నినే గ్రహించి తన జీవితంమీద ...రక్తిభావం చెంది. ఆత్మహత్య చేసుకోనేందుకే ఆనూతిదగ్గరకు అట్లా వస్తోంది.

ఆభావి ఇంకా పదిగజాల దూరం మాత్రం వున్నది.

ఆజీవంలేని జీవం అట్లాగే...నిర్భయంగా...నిశ్చలంగా...నిర్మలంగా....నిశీథంలో...నడుస్తూవస్తోంది.

ఒక ఆలోచన కలిగింది అప్పుడు ఆమెకు. ఇప్పుడు ఆత్మహత్య చేసుకొని చచ్చి ఎవరిని సాధించినట్లు. అట్లా ఆత్మహత్య చేసుకోనంత మాత్రాన లాభంఏమిటి? బ్రతకటం ఎందుకు? ఎవరికోసం బ్రతకటం? బ్రతికి ఎవరిని సంతోషపెట్టేందుకు? ... ఇటువంటి ఆలోచనలే మనస్సులో రావటం మొదలుపెట్టినై.

చివరికి ఆత్మహత్యయే చేసుకుందామని నిశ్చయించుకున్నది.

'జీవంలేని' ఆమె నూతిఅంచువరకు వచ్చింది. ఏవో అస్పష్టంగా నాల్గు మాటలుమాత్రం నోటినుండి వచ్చినై. అంతే! ఇక ఆజీవంలేని జీవం నిర్జీవమైంది.

అప్పుడారాత్రి ప్రకృతంతా నిశ్చలంగా నిర్మలంగా వున్నది... మెరుపులు తగ్గినై...ఆకాశంలో మబ్బులు విడిపోయినై....మళ్లీచంద్రుడు మినుకుమినుకుమంటూ బయటకు వస్తున్నాడు... తెల్లవారుజామున కోళ్లు కూయటం మొదలుపెట్టినై...

అమర్నాడు ఉదయాన—

పంచాయతీ పెద్దలువచ్చి ఆజీవంలేని 'జీవాన్ని' నూతిలోనుండి బయటకు తీసారు. అందరూ వచ్చారు అక్కడకు. 'ఖర్మవశాత్తు కాలుజారి నూతిలో పడిందని' తీర్పుచెప్పారు పంచాయతీ పెద్దలందరూ!...

ఆసాయంకాలం తరువాత—

ఆరాత్రి స్మశానంలో ... నక్కలు నాగస్వరం పాడుతున్నాయ్... అంతే.

లోకం గృడ్డిదికాదూ?...

---

## గ్రంథస్వీకారం:

### సోవియట్ రష్యా

మద్రాసు సరస్వతి గ్రంథమండలి వారి ప్రచురణ. రచన శ్రీ జవహర్లాల్ నెహ్రూ! అనువాదం పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు.

సోవియట్ రష్యాపేరు యీ యుద్ధం మూలంగా దేశీయులకు చిరపరిచితమయింది. ఐతే అనేకులకు ఆ దేశ పరిస్థితులు, ప్రజల నిత్యజీవన విశేషాలు, ప్రభుత్వవిధానం, వ్యవసాయపు రీతులు యివి తెలియనే తెలియవు.

పండిత జవహర్లాల్ నెహ్రూ రష్యా వెళ్ళి, అక్కడి పరిస్థితులన్నీ స్వయంగా చూసి విస్మితుడైనాడు. ఈ గ్రంథంలో రష్యానుగురించి తేటతెల్లంగా వ్రాశాడు. అటువంటి ఉద్గ్రంథాన్ని శ్రీ నాగేశ్వరరావుగారు తెలుగులో తర్జుమాచేసి ఒక గొప్పలోటు తీర్చారు.

ఈపుస్తకం ఆంధ్రులు తప్పక చదివితీరాలి. యుద్ధంలో మహాద్భుత శౌర్య సాహసాలు ప్రకటించి నాజీ నియంతను ప్రతిఘటిస్తున్న ఒక గొప్ప జాతి లక్షణాలను, పరిపాలన విధానాన్ని, జీవితపు రీతుల్ని అన్నిటినీ తెలుసుకోవడం అవసరం.

శైలి ఆకర్షకంగావుంది. అనువాదంలాగాక స్వతంత్ర రచనవలె చదివినంతసేపూ ఉత్సాహోద్రేకాల్ని కలిగిస్తున్నది. కావలసినవారు సంస్కృత గ్రంథమండలి, పెరంబూర్, మదరాసు అని రాసుకోవాలి. వెల పన్నెండణాలు.